


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :84 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ బుధవారం 31 డిసెంబర్ 2025

# మాట నిలబెట్టుకున్న పవన్ కల్యాణ్

-శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు పవన్ కల్యాణ్ శంకుస్థాపన

-రూ. 20.77 కోట్ల అంచనా వ్యయంతో శంకరగుప్తం డ్రెయిన్ పనులకు శంకుస్థాపన

-క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా పాల్గొన్న డిప్యూటీ సీఎం



4

కోనసీమ జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో మరో కీలక అడుగు పడింది. జిల్లా పరిధిలోని శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, కోనసీమ జిల్లా కలెక్టర్, జల వనరుల శాఖ అధికారులు, ఇతర అధికారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, కోనసీమలోని కొబ్బరి రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని రూ. 20.77 కోట్ల అంచనా వ్యయంతో శంకరగుప్తం డ్రెయిన్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభించామని తెలిపారు. ప్రత్యేకంగా, రాజోలు పర్యటనలో 45 రోజుల్లో సమస్యను పూర్తి చేయాలని హామీ ఇచ్చినప్పటికీ, 35 రోజుల్లోపే ఈ డ్రెయిన్ సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపించింది. డ్రెయిన్ ఆధునికీకరణ ద్వారా జిల్లా అభివృద్ధిలో కొత్త దశ ప్రారంభంకానుంది. శంకరగుప్తంలోని వర్షకాల సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించడానికి ఇది దోహదపడనుంది.

# ట్రాన్స్‌జెండర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

-స్వయం ఉపాధి కోసం రూ.75 వేల వరకు ఆర్థిక సాయం

-నూటికి నూరు శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు

-జనవరి 31లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచన

4




# ఢిల్లీ గగనతలంపై సుదర్శన చక్రం..

-శత్రువుల డ్రోన్లు, మిసైళ్లను నిర్వీర్యం చేయడమే లక్ష్యం

-ఢిల్లీ గగనతల భద్రతపై కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు

-రూ. 5,181 కోట్ల అంచనాతో సుదర్శన చక్రం

-గగనతల ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రం ప్రత్యేక దృష్టి



4

దేశ రాజధాని ఢిల్లీ గగనతల భద్రతను మరింత బలోపేతం చేయడంపై కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఢిల్లీలోని అత్యంత సున్నితమైన వీఐపీ-89 జోన్ పరిధిలో గగనతల రక్షణను కట్టుదిట్టం చేసేందుకు దేశీయంగా అభివృద్ధి చేసిన ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్స్ కొనుగోలుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ గగనతల రక్షణ వ్యవస్థను 'సుదర్శన చక్ర %-% ఫర్ ఢిల్లీ' అనే ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా పైలట్ ప్రాజెక్ట్‌గా అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా దేశ రాజధాని చుట్టూ సుమారు 30 కిలోమీటర్ల పరిధిలో ఎటువంటి గగనతల ముప్పు ఎదురైనా వెంటనే గుర్తించి, అడ్డుకునే సామర్థ్యం ఈ వ్యవస్థకు ఉంటుంది. డ్రోన్లు, మిసైళ్లు, శత్రు యుద్ధవిమానాల నుంచి వచ్చే ప్రమాదాలను ముందే గుర్తించి నిర్వీర్యం చేయడమే దీని ప్రధాన లక్ష్యం.

# దోచుకోవటం, దౌర్జన్యాలు చేయడమే జగన్ విధానం



4

# ఏపీ గ్రూప్-2 అభ్యర్థులకు భారీ ఊరట

ఆంధ్రప్రదేశ్ గ్రూప్-2 అభ్యర్థులకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గ్రూప్-2 నియామకాల్లో రిజర్వేషన్ రోస్టర్ పాయింట్లను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లన్నింటినీ ఏపీ హైకోర్టు కొట్టివేసింది. మంగళవారం వెలువడిన ఈ తీర్పుతో గత కొంతకాలంగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. ఈ నిర్ణయం లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపశమనం కలిగించింది.



4

- గ్రూప్-2 రిజర్వేషన్లపై పిటిషన్లు కొట్టివేసిన ఏపీ హైకోర్టు... నియామకాలకు లైన్ క్లియర్

-గ్రూప్-2 రిజర్వేషన్లపై హైకోర్టు కీలక తీర్పు-రోస్టర్ పాయింట్లపై దాఖలైన అన్ని పిటిషన్లను తోసిపుచ్చిన ధర్మాసనం

-లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థులకు లభించిన భారీ ఊరట

# జాడలేని నామినేటెడ్ పదవులు

- నూతన సంవత్సరంలోనైనా 'నజరానా' దక్కేనా?
- అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా అందని పదవీ యోగం..
- ఎదురుచూపుల్లో ద్వితీయ శ్రేణి నాయకత్వం..
- ఆశావహుల గుండెల్లో 'కొత్త' ఆశలు..
- జనవరిలోనైనా జాతకం మారుతుందా?



అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్/ హైదరాబాద్/అమరావతి :

రాజకీయాల్లో గెలుపు గుర్రం ఎక్కిన తర్వాత, ఆ గెలుపు కోసం రక్తం చెమటోడ్చిన కార్యకర్తలకు, నాయకులకు దక్కే అసలైన గౌరవం 'నామినేటెడ్ పదవి'. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో అధికార పీఠం దక్కినప్పటికీ, క్షేత్రస్థాయిలో పార్టీ కోసం పనిచేసిన ద్వితీయ శ్రేణి నాయకత్వానికి మాత్రం 'పదవీ యోగం' అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. ప్రభుత్వం ఏర్పడి గణనీయమైన సమయం గడుస్తున్నా, నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ ఇంకా 'పరిశీలన' దశలోనే ఉండటం ఆశావహుల్లో తీవ్ర అసహనాన్ని పెంచుతోంది.

4

**ఎదురుచూపుల భారంతో కార్యకర్తలు**

ఎన్నికల సమయంలో పార్టీ జెండా మోసి, ప్రత్యర్థుల విమర్శలను ఎదుర్కొని, ఆర్థికంగానూ శ్రమించిన నాయకులు ఇప్పుడు తమ వంతు ఎప్పుడు వస్తుందా అని వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. కార్పొరేషన్లు, బోర్డులు, మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీలు ఇలా వందల సంఖ్యలో ఉన్న పదవులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. "పని ఉన్నప్పుడు పలకరించి.. పదవుల దగ్గరకు వచ్చేసరికి వాయిదాలు వేస్తున్నారా?" అనే గుసగుసలు పార్టీ శ్రేణుల్లో బలంగా వినిపిస్తున్నాయి.

# సిఐటియు అఖిలభారతం 18వ మహాసభలను జయప్రదం చేయండి

## -సిఐటియు మంత్రాలయం మండల ప్రధాన కార్యదర్శి టి భీమేశ్వరి

అక్షర విజేత మంత్రాలయం:
సిఐటియు అఖిలభారత 18 మహాసభలను జయప్రదం చేయాలని మంత్రాలయం మండలం ప్రధాన కార్యదర్శి భీమేశ్వరి అన్నారు, డిసెంబర్ 31వ తేదీ నుండి జనవరి 4 వరకు విశాఖపట్నం లో జరిగే మహాసభలకు ప్రతి ఒక్కరు వెళ్లాలని ఈరోజు డిమాండ్స్ తో కూడిన పోస్టర్ను విడుదల చేశారు
లేబర్ కోల్డ్ అని రద్దు చేయాలని
సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి
కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలి
స్కీం వర్కర్లను, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, డైలీ వైజ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి.
బిల్డింగ్ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి.
హామ్మాలి, ఆటో, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ తదితర అసంఘటిత రంగ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలి.
విద్యా, వైద్యం ప్రభుత్వ రంగంలో కొనసాగించాలి




కనీస పెన్షన్ నెలకు 9000 ఇవ్వాలి
ఓ పి ఎస్ అమలు చేయాలి
విద్యుత్ సవర్ణ చట్టాన్ని రద్దు చేయాలనీ మహాసభలను ఉద్దేశించి మండలం ప్రధాన కార్యదర్శి అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జయరాజు, ప్రాణేష్, విశాలాక్షి , అంగన్వాడి టీచర్లు లావణ్య దేవి, కళ్యాణి, స్వప్న , జానకమ్మ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ రాఘవుడి సన్నిధిలో మాజీ డిజిపి.మరియు ఆర్టీసీ ఎండి ద్వారక తిరుమల రావు

## మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన పార్టీ మంత్రాలయం మండల ఇంచార్జ్ వాల్మీకి లక్ష్మన్న

అక్షర విజేత మంత్రాలయం
కర్నూలు జిల్లా మంత్రాల నియోజకవర్గం మంత్రాలయం టౌన్ లో పద్మనాభ తీర్థ గెస్ట్ హౌస్ లో మాజీ డిజిపి ప్రస్తుత ఆర్టీసీ ఎండి శ్రీ ద్వారకా తిరుమలరావును కలిసిన రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బి లక్ష్మన్న మరియు జనసేన పార్టీ మండల అధ్యక్షులు, రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర నాయకులు వాల్మీకి బీవీ రవిచంద్ర . మాజీ డిజిపి ఆర్టీసీ ఎండీ అయిన ద్వారకాతిరుమల ని రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బి లక్ష్మన్న, మరియు రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర నాయకులు, మంత్రాలయం మండలం జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బీవీ రవిచంద్ర ఇద్దరు కలిసి శాలువతో సన్మానించి పూలమాలతో సత్కరించారు.
మంత్రాలయం ఆర్టీసీ బస్టాండ్ గురించి సమస్యలను ఆయనకు తెలిపారు. యాత్రికులు ఎక్కువ అయినందున ఆర్టీసీ బస్టాండ్ ను ఆధునికరించవలసిన అవసరం ఉందన్నారు. దానికి మాజీ డిజిపి ఆర్టీసీ ఎండి. శ్రీ ద్వారకా తిరుమల రావు సానుకూలంగా స్పందించారు.
ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు , ఆర్టీసీ డిఎం మద్దిలేటి ఇంకా అఫీషియల్సు పాల్గొన్నారు.



# నందవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు రుణ చెక్కుల పంపిణీ చేస్తున్నఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్. బి వి. జయ నాగేశ్వర్ రెడ్డి

అక్షర విజేత ఎమ్మిగనూరు
ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి నందవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ( పి ఏ సి ఎస్) పరిధిలోని రైతులకు రుణ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం రూ. 1.13 కోట్ల విలువైన రుణాలను 23 మంది రైతులకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి చెక్కుల రూపంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు ఆర్థికంగా బలపడాలనే లక్ష్యంతో సహకార సంఘాలను ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తోందని తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు నమ్మకమైన ఆధారంగా నిలవాలంటే సకాలంలో రుణాల మంజూరు, రుణాల తిరుగుబాటు (ఎన్.పి.ఐ



రికవరీస్ ) మెరుగుపడటం అత్యంత అవసరమని సూచించారు.అలాగే, నందవరం పి ఏ సి ఎస్ ను ఆదర్శ సహకార సంఘంగా తీర్చిదిద్దేందుకు సాంకేతిక అభివృద్ధి, పారదర్శక నిర్వహణ, రైతులకు అనుకూల సేవలు మరింత విస్తరించాలని అన్నారు. రుణాల సకాలపు తిరుగుబాటుతో సంఘం ఆర్థిక స్థిరత్వం సాధించి, రైతులకు మరింత మెరుగైన



సేవలు అందించగలదని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు
ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ల చంద్రశేఖర్ , సహకార సంఘం అధ్యక్షులు, డైరెక్టర్లు, అధికారులు, రైతులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

## -డీజేలు, నిషేధిత టపాసులపై కఠిన నిబంధనలు-మద్యం మత్తులో వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

## -ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్‌కు నో ఎంట్రీ-నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలు సీజ్ చేస్తాం

## -యువతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి-ఎస్ఐ నాగార్జున

ప్యాపిలి(అక్షర విజేత):
నూతన సంవత్సర వేడుకలను పట్టణ ప్రజలు శాంతియుతంగా, క్రమబద్ధంగా జరుపుకోవాలని ప్యాపిలి ఎస్ఐ నాగార్జున తెలిపారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా డీజేలు ఏర్పాటు చేయడం, నిషేధిత టపాసులు కాల్చడం, మద్యం మత్తులో వాహనాలు నడపడం, రహదారులను బ్లాక్ చేసి వేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, సైలెన్సర్లు తొలగించి వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాత్రి వేళల్లో యువతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి తమ పిల్లలు ఎక్కడ ఉన్నారో తెలుసుకొని నియంత్రణ పాటించాలని సూచించారు. నూతన సంవత్సరం ఆనందంగా, భద్రంగా సాగేందుకు ప్రజల సహకారం అవసరమని ఆయన కోరారు.



# యూటీఎఫ్ డైరీ ,క్యాలెండర్ ఆవిష్కరణ:

ప్యాపిలి(అక్షర విజేత):
యూటీఎఫ్ మండల శాఖ మండల అధ్యక్షులు రాజేంద్ర ఆధ్వర్యంలో మండల విద్యావనరుల కేంద్రంలో మండల విద్యాధికారులు మహేశ్వర రెడ్డి, వెంకటేష్ నాయక్ చేతుల మీదుగా యూటీఎఫ్ 2026 డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యూటీఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ మాట్లాడుతూ యూటీఎఫ్ డైరీ ప్రతి ఉపాధ్యాయుని వద్ద ఉండవలెనని అందులో ఉపాధ్యాయ సర్వీస్ రూల్స్ తో పాటు విద్యా సంబంధ సంపూర్ణ సమాచారం ఉంటుందని అన్నారు.ఉపాధ్యాయుల సంక్షేమం కోసం రాజీలేని పోరాటం చేస్తున్న ఏకైక సంఘం యూటీఎఫ్ అని ,భవిష్యత్ లో పి ఆర్ సి, ఐ ఆర్ కొరకు మనకు రావాల్సిన ఆర్థిక బకాయిల కొరకు పోరాటాలు చేయాల్సి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ ప్యాపలి మండల సహాధ్యక్షులు అబ్దుల్ రహీం,నాగమణి తో పాటు యూటీఎఫ్ కార్యకర్తలు నాయకులు అమీర్ బాషా,షేక్షావలి,నరసింహయ్య,కీర్తి చందర్,మహబూబ్ బాషా,సురేష్,అంబటి సుబ్బయ్య,పురుషోత్తం, భాను ప్రసాద్,నాగిరెడ్డి,పక్కీరమ్మ,శాంతిప్రియ,అస్మా బేగం,నస్రీన్,యాస్మీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# నేడు గణపవరంలో కలెక్టరు పర్యటన

## -పంచాయతీ కార్యదర్శి మారుతీ బాబు

గణపవరం అక్షర విజేత
పల్నాడు జిల్లా కలెక్టరు కృతికా శుక్లా డిసెంబర్31.2025 బుధవారం నాడు నాదెండ్ల మండలంలోని గణపవరంలో పర్యటించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి సింగరాజు మారుతీ బాబు మంగళవారం తెలిపారు. ఇందులో భాగంగా స్థానిక రాజీవ్ గాంధీ కాలనీలో జరిగే ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టరు పాల్గొననున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరు కృతికా శుక్లాతో పాటుగా నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు, మాజీ మంత్రి, చిలకలూరిపేట శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు లు హాజరవుతున్నట్లు ఆయన వివరించారు. కాగా నాదెండ్ల మండల పరిధిలో మొత్తం 9345 ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛను లబ్ధిదారులు ఉండగా అందులో గణపవరంలోని నాలుగు గ్రామ సచివాలయాల పరిధిలో అన్ని రకాల పింఛన్లు కలిపి మొత్తం 2228 పింఛనుదారులు ఉన్నారు. జనవరి ఒకటో తేదీన ఇవ్వాల్సిన సామాజిక పింఛన్లను ఒక రోజు ముందుగానే లబ్ధిదారులకు అందివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో నేడు అన్ని బ్యాంకుల్లో పింఛన్ల నగదును ప్రభుత్వం జమ చేసింది.



# వైకుంఠ ముక్కోటి ఏకాదశి శుభ సందర్భంగా మీకు మరియు మీ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు




చిలకలూరిపేట అక్షర విజేత
ఈ పవిత్ర ఏకాదశి రోజున శ్రీ మహావిష్ణు కృప మీపై సదా ఉండాలని,ఆరోగ్యం, ఐశ్వర్యం, శాంతి, సంతోషాలు మీ జీవితంలో వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నాను.వైకుంఠ ద్వార దర్శన ఫలితం మీకు లభించాలని కోరుకుంటున్నాను

# జీలుగుమిల్లి జాతీయ రహదారి పై వాహన తనిఖీలు

## ఎస్ ఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో

అక్షర విజేత జీలుగుమిల్లి
ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల హెడ్ కొటర్ లో ప్రతిరోజు వాహన తనికి నిర్వహించడం జరుగుతుంది. వాహన దారులకు పరిమితికి మించి వేగంగా వెళితే చర్యలు తప్పవని జీలుగుమిల్లి ఎస్సై వి క్రాంతి కుమార్ సూచించారు. మంగళవారం జీలుగుమిల్లిలో పోలీస్ స్టేషన్ ఎదుట జాతీయ రహదారి 516 డి పై వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లారీలలో ఓవర్ లోడు వేస్తే కేసులు నమోదు చేస్తామని అన్నారు. జాతీయ రహదారిపై వేగ నియంత్రణ బోర్డులు చూసుకొని జాగ్రత్తగా వెళ్లాలని అన్నారు. రవాణా చేస్తున్న సరుకు పత్రాలు సక్రమంగా ఉండాలని అన్నారు. అదేవిధంగా ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి హెల్మెట్లు ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. రహదారి నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.



# శ్రీ రాఘవుడి సన్నిధిలో డిసెంబర్ నెల హుండీ లెక్కింపు





అక్షర విజేత మంత్రాలయం
కర్నూలు జిల్లా మంత్రాలయం మండల కేంద్రంలో శ్రీ పుణ్యక్షేత్రమైన శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం నందు డిసెంబర్ నెల హుండీ లెక్కించడం జరిగింది. కరెన్సీ 3,62, 69, 247 /- కాయిన్స్ 10,97,340 /- మొత్తం అమౌంటు 3,73,66,587/- బంగారం గోల్డ్ 87 గ్రాములు. వెండి. 910 గ్రాములు. శ్రీ మఠం సిబ్బందితో లెక్కించడం జరిగింది అంటున్నా శ్రీ మఠం మేనేజర్ ఎస్. కే. శ్రీనివాసరావు తెలియజేయడం జరిగింది.

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ వారి సన్నిధిలో కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ప్రత్యేక పూజలు

అక్షర మంత్రాలయం :
కర్నూలు జిల్లా...... మంత్రాలయం మండల కేంద్రంలోని పాతవూరు లో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, కాచాపురం సర్పంచ్ వై. జయమ్మ అమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా శ్రీ మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపీ. నరసింహ మూర్తి స్వామి స్వాగతం పలికారు. వైకుంఠ ద్వారం ద్వారా ప్రవేశించి ప్రదక్షిణలు చేసి స్వామి వారి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వాదించారు. వీరితో పాటు మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, వెంకటేష్, బొజ్జప్ప, రవీంద్ర, మల్లికార్జున గౌడ్, దేవేంద్ర తదితరులు ఉన్నారు.





అక్షర విజేత

బుధవారం 31 డిసెంబర్ 2025

# విద్యార్థులు యువత మేలుకో చెడు వ్యసనాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో

## ముద్రించిన వాల్ పోస్టర్లను విడుదల చేసిన అఖిల భారత యువజన సమైక్య సమితి

అక్షర విజేత మంత్రాలయం:

అనే నినాదంతో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ముద్రించిన వాల్ పోస్టర్లను మంత్రాలయం స్థానిక సీఐ రామాంజులు, ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి, కానిస్టేబుల్స్, మండల డిప్యూటీ తహశి ల్దారు రాఘవేంద్ర, సీనియర్ అసిస్టెంట్, ఆర్ ఐ, అదేవిధంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ , లెక్చరర్లు, విద్యార్థిని విద్యార్థులు, రాఘవేంద్ర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థిని, విద్యార్థుల సమక్షంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక అధికారులు, కళాశాలలో ప్రిన్సిపాల్ లెక్చరర్లు మాట్లాడుతూ ప్రస్తుత



సమాజంలో మత్తు పదార్థాలు చెడు వ్యసనాల కు యువతీ యువకులు బానిసలుగా మారి అద్భుతమైన జీవితాన్ని చిన్నాభిన్నం చేసుకుంటున్నారు, కాబట్టి ఇలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవితాన్ని అనుభవించాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై



ఎఫ్ మండల కార్యదర్శి ఎం రాజు, సహాయ కార్యదర్శి జి. మణికంఠ, పట్టణ కార్యదర్శి ఎం .రాహుల్, చట్నీహల్లి గ్రామ కార్యదర్శి నవీన్ కుమార్, సహాయ కార్యదర్శి దావీదు, అధ్యక్షుడు ప్రవీణ్, పట్టణ నాయకులు కేశవ్, రాజు, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలను ప్రజలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి- అండ్ర ఎస్సై కె. సీతారాం

అక్షర విజేత మెంటాడ:నూతన సంవత్సర వేడుకలను ప్రజలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని వేడుకల పేరుతో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై కె. సీతారాం హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకొనేందుకు ఎస్సై సీతారాం మండల ప్రజలకు కొన్ని సూచనలు చేసారు. ఈనెల 31 రాత్రి బహిరంగ ప్రదేశాల్లో రహదారులపై నూతన సంవత్సర వేడుకలను నిర్వహించరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసికఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలను అతివేగంగా నడిపినా, బైక్ రేసులు నిర్వహించినా, ట్రిపుల్ రైడింగు చేసినా కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఆయా వాహనాలను సీజ్ చేస్తామన్నారు.డిసెంబరు 31న నూతన సంవత్సరవేడుకల పేరుతో అర్ధ రాత్రి ఒంటి గంట తరువాత రహదారుల పై ప్రజలెవ్వరూ తిరగరాదన్నారు. మైనర్లుకు తల్లిదండ్రులు వాహనాలను ఇవ్వద్దన్నారు, జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా డ్రైవ్ చేపడతామని, ఎవరైనా మైనరు డ్రైవింగు చేసి పట్టుబడితే, వారిపైనా, వారికి వాహనాలిచ్చిన తల్లిదండ్రులు లేదా ఆయా వాహన సమోదు యజమానులపై కేసులు చేస్తామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో కేకులు కట్ చేయడం, నృత్యాలు చేయడం, బహిరంగ పార్టీలు నిర్వహించడం, రంగులు పూయడం, డిజె లౌడు స్పీకర్లుతో పెద్ద శబ్దం చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. వేడుకలో పేరుతో మందుగుండు సామగ్రిని కాలిస్తే చర్యలు తప్పవన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పెద్ద సంఖ్యలో గుమిగూడడం, వేడుకలు నిర్వహించడం, ప్రజాశాంతికి భంగం కలిగించినా చర్యలు తప్పవన్నారు. మహిళలు, యువతులను వేధించడం, ఈవ్ టీజింగుకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయం వరకు




మాత్రమే మద్యం విక్రయాలు జరపాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఆయా మద్యం షాపుల, యజమానులు కూడా చర్యలు తప్పవన్నారు. ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో ఇంటి వద్దనే జరుపుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడిపి డ్రంకన్ డ్రైవ్ కేసులలో ఇరుక్కొని జైలుకు వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి నూతన సంవత్సర వేడుకలకు దూరం కావద్దని స్థానిక ఎస్సై కోరారు.

# కోడింగ్ ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ప్రతి విద్యార్థి కోడింగ్ ప్రాముఖ్యతను గుర్తించి కంప్యూటర్ సైన్స్ లోని మౌలిక భావనలు భవిష్యత్తులో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆధునిక టెక్నాలపై అవగాహన పెంపొందించుకోవాలని శశి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ మొహమ్మద్ ఇస్మాయిల్ చెప్పారు. కళాశాలలో ఏసియన్ స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో ఇటీవల వీరంపాలెం కొమ్ముగూడెం ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ కోడింగ్ పై అవగాహన కల్పించారు. రాబోయే తరం విద్యార్థులకు సాంఘిక రంగంలో ఉన్న అవకాశాలపై స్పష్టమైన అవగాహన కల్పించడమే సదస్సు యొక్క ముఖ్య లక్షణం అన్నారు. విద్యార్థుల్లో నూతన ఆలోచనలను ప్రోత్సహించి వారి భవిష్యత్తు కు బలమైన పునాది వేయటానికి ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. కోఆర్డినేటర్ పి శివకుమార్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.






# క్రీడా నైపుణ్యం పెంపొందించడమే లక్ష్యం

## -ఎమ్మెల్యే శ్రీనివాస్.

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: విద్యార్థులందరికీ క్రీడా నైపుణ్యాలు పెంపొందించాలనే లక్ష్యంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడాకారులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. హై స్కూల్ ఆవరణలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం ఆయన సమీక్షించారు. వాటర్ ఫౌంటెన్ ప్రారంభించి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన సౌకర్యాలు లేక ఎందరో ప్రతిభావంతులైన విద్యార్థులు క్రీడల్లో రాణించలేపోతున్నారని అన్నారు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న ప్రతి విద్యార్థికి ప్రోత్సాహా న్ని అందిస్తామని తెలియజేశా రు. పి ఫోర్ విధానాల్లో చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమాలను త్వరలోనే పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఎంతో శ్రమతో, అంకితభావంతో నిర్వహిస్తున్న ఎన్ వి సత్యనారాయణ బృందాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో వర్తనపల్లి కాశి, బొలిశెట్టి రాజేష్, తోట రాజా, పుల్లా బాబి, ఎన్ వి సత్యనారాయణ, పాలూరి వెంకటేశ్వరరావు, వాడపల్లి సుబ్బరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు

# సీనియర్ నాయకులు కరాటం రాంబాబు పుట్టినరోజు వేడుకల్లో -ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

అక్షర విజేత జీలుగుమిల్లి

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో నివసిస్తున్న మాజీ డిసిసిబి చైర్మన్, సీనియర్ రాజకీయవేత్త కరాటం రాంబాబు పుట్టినరోజు వేడుకల్లో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తన సతీమణితో కలిసి పాల్గొని, కరాటం.రాంబాబు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజాసేవకు అంకితమైన నాయకుడిగా కరాటం రాంబాబు రాజకీయ జీవితంలో ఎన్నో విలువైన సేవలు అందించారని, వారి అనుభవం నేటి తరం నాయకులకు ఆదర్శప్రాయమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఆయుష్షు, ఆరోగ్యం, మరింత ప్రజాసేవ చేసే శక్తి కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ మేక ఈశ్వరయ్య, కోయిలగూడెం సొసైటీ ప్రెసిడెంట్ శ్రీ దుగ్గిన శ్రీనివాస్, శ్రీ మన్నిడి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు



# వృద్ధురాలి దగ్గర దోసుకున్న సొత్తు రికవరీ.

కడియం

ఇంటి దగ్గర దింపుతానని మాయ మాటలు చెప్పి, 67 సం వృద్ధురాలని బెదిరించిన నిందితున్ని పట్టుకున్నట్లు సీఐ వెంకటేశ్వర తెలిపారు. మండల కేంద్రం కడియం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం కడియం మండలం, మాధవరాయుడుపాలెం, చైతన్య నగర్ కు చెందిన శాంతమ్మ అనే వృద్ధురాలు డిసెంబర్ 25 తేదీన శ్రీకాకుళం నుండి సుమారు రాత్రి 8:30 కు రాజమండ్రి రైల్వే స్టేషన్ లో దిగినట్లు తెలిపారు. అక్కడనుండి చైతన్య నగర్ వెళ్ళుటకు అదే ప్రాంతానికి చెందిన వ్యక్తిని లిఫ్ట్ అడిగినట్లు ఆయన తెలిపారు. శాంతమ్మను ఇంటి దగ్గర దింపుతానని చెప్పి, రాజవోలు గ్రామం నుండి ఆవ రోడ్లో వచ్చిన తరువాత వృద్ధురాలను కత్తితో బెదిరించి చెవికున్న బంగారపు చెవి దిద్దులు, 5000 రూ తో పారిపోయినట్లు ఫిర్యాదు చేశారని సీఐ తెలిపారు. పైగా ఎవరికైనా చెప్పితే చంపుతానని బెదిరించి ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్న ఎస్ ఐ దుర్గాప్రసాద్ ముద్దాయిని మంగళవారం పట్టుకున్నారని, ముద్దయి పేరు దాసరి దుర్గాప్రసాద్ అని, అతడి దగ్గర నుండి రెండు చెవి కమ్మలు, 5000/ రికవరీ చేసినట్లు వెంకటేశ్వర రావు తెలియజేశారు.




# అరకు ఘాట్ రోడ్ లో ప్రమాదాలు నివారించుటకు , చర్యలు చేపట్టిన పోలీస్ శాఖ

అక్షర విజేత అరకులోయ..

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు మంగళవారము పాడేరు డి.ఎస్.పి అభిషేక్, అరకు సీఐ ఎల్ హిమగిరి, ఎస్సై జి గోపాల్ రావు, అరకు ఘాట్ రోడ్ లో ఇటీవల జరిగిన రోడ్డు యాక్సిడెంట్లు దృష్టి పెట్టుకొని ఆర్ అండ్ బి మరియు రోడ్ మెయింటెనెన్స్ కాంట్రాక్టర్ లతో కలిసి రోడ్డు రెండు ప్రక్కల ప్రొడక్షన్ వాల్స్ కు వైట్ కలర్ వేయిస్తూ అలాగే క్యాటసన్ కొన్ని దాంట్లో వేయించారు, రేడియం స్టిక్కర్ ని వేయించారు రోడ్డు ప్రమాదాలు నివారించట కొరకు చర్యలు చేపట్టారు, డి.ఎస్.పి అభిషేక్ మాట్లాడుతూ అరకు ఘాట్ రోడ్ లో రోడ్డు ప్రమాదాలు నివారించుటకు రోడ్డు రెండు వైపులా ప్రొటెక్షన్ వాల్స్ కు వైట్ కలర్ మరియు రేడియం స్టిక్కర్స్ వేయించడం జరిగింది దీని దృష్టిలో పెట్టుకొని వాహనదారులు ఘాట్ రోడ్ లో ప్రయాణించేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి పొగ మంచు ఎక్కువగా ఉంటున్నాయి కావున వాహన దారులు మెల్లగా వెళ్ళని సూచించారు



# గోవింద నామస్వరముతో ఘనంగా వైకుంఠ ద్వార దర్శనం





అక్షర విజేత మెంటాడ:

మండల కేంద్రమైన మెంటాడ శ్రీ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈరోజు ( మంగళవారం) ముక్కోటి ఏకాదశి సందర్భంగా వెంకటేశ్వర స్వామి వైకుంఠ ద్వార దర్శనానికి అశేషమైన భక్తులు పోటెత్తారు ఈ రోజున ముక్కోటి దేవతలు శ్రీహరిని దర్శించుకునే క్రమంలో మహావిష్ణువు ఉత్తర ద్వారంలో దర్శనం దర్శనమిస్తారు. అదే విధంగా స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు వేకువజాము నుండి వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోవింద నామ స్మరణ చేసుకుంటూ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు.

# పరిశ్రమల స్థాపనతో ఉపాధి అవకాశాలు

## -ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశ్రమల ఏర్పాటును




ప్రోత్సహిస్తున్నారని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం కుంద్రుప్రోలు లో నిర్మించిన రైజ్ ఇండియా ఫార్మా షూటికల్స్ ఫ్యాక్టరీని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని ఉద్దేశంతో పరిశ్రమల ఏర్పాటు ఆహ్వానిస్తుందన్నారు. ఇందుకోసం యువతలను ప్రోత్సహిస్తూ వారికి అవసరమైన సహకారాన్ని అందజేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి, పెంటపాడు మండల అధ్యక్షుడు పుల్ల బాబి, పాలూరు వెంకటేశ్వరరావు, వాడపల్లి సుబ్బరాజు, నల్లగంచి రాంబాబు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మాన్ని ఆచరించండి

## -ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ప్రజలందరూ సనాతన ధర్మాలను ఆచరించి భగవంతుని ఆశీస్సులు పొందాలని శాసనసభ్యులు, ప్రభుత్వవిప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆకాంక్షించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం పెద తాడేపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి, కుంచనపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి, పాతూరు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి తదితర పర్వదినాలలో ప్రజలందరూ భక్తి ప్రపత్తులతో భగవంతుని ఆశీస్సులు పొందాలని, సనాతన ధర్మాలను ఆచరించాలని అన్నారు. ఫిబ్రవరిలో నిర్వహించే కుంచనపల్లి శ్రీ వెంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలలో ప్రజలందరూ పాల్గొనాలని కోరారు. దేవాలయాల నిర్మాణానికి నిర్వహణకు సహకరిస్తున్న భక్తులందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. హిందూ సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం ప్రజలందరి బాధ్యత అన్నారు. ఎమ్మెల్యేతో పాటు పుల్లా బాబి, వర్తనపల్లి కాశి, పరిమి సురేష్, కరటూరి గోవింద్, పాలూరు వెంకటేశ్వరరావు, నల్లగంచి రాంబాబు, వాడపల్లి సుబ్బరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు



